## స్వీయ గణన ప్రక్రియను ప్రారంభించిన మున్సిపల్ కమిషనర్ చెన్నబోయిన నాగరాజు



**దశ నేరేడుచర్ల:** భారత జనగణన-2027లో భాగంగా స్వీయ గణన ప్రక్రియను ప్రారంభించినట్లు ఆదివారం నేరేడుచర్ల మున్సిపల్ కమిషనర్ చెన్నబోయిన నాగరాజు తెలిపారు. పట్టణ ప్రజలందరూ ఈ సౌకర్యాన్ని వినియోగించుకొని తమ కుటుంబ వివరాలను స్వయంగా నమోదు చేసుకోవాలని ఆయన కోరారు. స్వీయ గణన ప్రక్రియ ఏప్రిల్ 26 నుండి మే 10 వరకు కొనసాగనుంది. ఈ కాలంలో ప్రజలు ఆన్‌లైన్ ద్వారా తమ కుటుంబ వివరాలను నమోదు చేసుకోవచ్చు. దీంతో గణన ప్రక్రియ వేగవంతం కావడంతో పాటు సమయం ఆదా అవుతుందని అధికారులు పేర్కొన్నారు. ప్రభుత్వం అందుబాటులోకి తెచ్చిన ప్రత్యేక వెబ్‌సైట్ ద్వారా ప్రజలు సులభంగా తమ వివరాలను నమోదు చేసుకోవచ్చు. కుటుంబ పెద్ద ఆధ్వర్యంలో ఒకే మొబైల్ నంబర్‌తో రిజిస్ట్రేషన్ పూర్తి చేయాల్సి ఉంటుంది. ఓటిపి ద్వారా ధృవీకరణ అనంతరం భాషను ఎంపిక చేసుకుని వివరాలు నమోదు చేయవచ్చు. ఇంటి వివరాలు, కుటుంబ సభ్యుల సమాచారం వంటి అంశాలకు సంబంధించిన 33 ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వాల్సి ఉంటుంది. నమోదు చేసిన వివరాలను క్షుణ్ణంగా పరిశీలించి నమోదు చేయాలి. నమోదు పూర్తైన తర్వాత హెచ్ అక్షరంతో ప్రారంభమయ్యే 11 అంకెల ఎస్సీ ఐడి జనరేట్ అవుతుంది. ఈ ఐడి ని స్క్రీన్‌షాట్ తీసుకోవడం లేదా నోట్ చేసుకుని భద్రపరచాలని అధికారులు సూచించారు. మే 11 తర్వాత ఇంటికి వచ్చే గణన అధికారికి ఈ ఎస్సీ ఐడి చూపిస్తే, నమోదు చేసిన వివరాలను వారు ధృవీకరిస్తారు. దీంతో గణన ప్రక్రియ త్వరగా పూర్తి అవుతుంది. ప్రజల భాగస్వామ్యమే విజయానికి పునాది "మన బాధ్యత - మన సమాచారం" అనే నినాదంతో ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొని స్వీయ గణన ప్రక్రియను విజయవంతం చేయాలని మున్సిపల్ కమిషనర్ కోరారు.

## సిల్వర్ మెడల్స్ సాధించిన వెటరన్ క్రీడాకారులు



**దశ, ఓయూ:** ప్రొ జయశంకర్ స్టేడియం వెటరన్ టేబుల్ టెన్నిస్ అసోసియేషన్కు చెందిన పలువురు క్రీడాకారులు జాతీయ స్థాయి టీటీ పోటీల్లో సత్తా చాటి సిల్వర్ మెడల్స్ సాధించారు. ఈ మేరకు మహారాష్ట్ర ప్రభుత్వం పూణేలో జరుగుతున్న 32వ నేషనల్ మాస్టర్స్ టేబుల్ టెన్నిస్ ఛాంపియన్ షిప్ పురుషుల 80 ప్లస్ విభాగంలో నలుగురు క్రీడాకారులు సిల్వర్ మెడల్స్ సాధించారు. ఈ సందర్భంగా శనివారం అసోసియేషన్ ఆధ్వర్యంలో విజేతలైన క్రీడాకారులను సెక్రటరీ విఠల్ ప్రత్యేకంగా అభినందించారు. మరిన్ని విభాగాల్లో మెడల్స్ సాధించాలనీ ఆకాంక్షించారు. ఈ ఛాంపియన్ షిప్ పోటీలు వచ్చే నెల 4 వరకు జరుగనున్నాయన్నారు.

## జావేద్ హబిబ్స్ హెయిర్ అండ్ బ్యూటీ ఫ్యామిలీ సలొన్ ప్రారంభించిన ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య



**దశ ఓయూ:** జావేద్ హబిబ్స్ హెయిర్ అండ్ బ్యూటీ ఫ్యామిలీ సలొన్ ను ఉప్పల్ నియోజకవర్గం లోని మల్లాపూర్ లో ప్రారంభించింది. ఈ సలోన్ ను భారతదేశంలోని హెయిర్ కట్టింగ్ లో లెజండ్ గా గుర్తింపు పొందిన జావేద్ హబీబ్ మరియు ఎం.ఎల్.ఏ మరియు గవర్నమెంట్ విప్ బీర్ల ఐలయ్య ప్రారంభించారు. భారత్ దేశంలో 29రాష్ట్రంలలో 130 సిటీస్ పైగా సలోన్స్ ఉన్నాయి ఈరోజు 102 సలోన్ ని తెలంగాణ లోని మల్లాపూర్ లో ప్రారంభించారు. తెలుగు రాష్ట్రాల మాస్టర్ ఫ్రాంచైజ్ నిర్మాహకులు తేజ దేవిశెట్టి తెలిపారు. ఈ కార్యక్రమంలో మల్లాపూర్ ఫ్రాంచైజ్ నిర్వహకులు భాగ్యవతి మరియు మల్లేషం పాల్గొన్నారు.ఈ సందర్భంగా సలోన్ నిర్వహకులు భాగ్యవతి మరియు మల్లేషం మాట్లడుతూ మేం ఈ సలొన్ ని కేవలం ప్రజలు కనిపించే విధానం లో మార్పు తెసుకురావటానికి మాత్రమే కాదు జీవితం పట్ల వారి దృక్పథం లో కూడా మేం మార్పులు తీసుకరానున్నం...! మా కస్టమర్లు అంతర్గతంగా కూడా అందాన్ని అనుభవించాలని కోరుకుంటున్నాం. జావేద్ హబిబ్స్ హెయిర్ అండ్ బ్యూటీ ఫ్యామిలీ సలొన్ ప్రతెక్యమేన గ్రూమింగ్ సేవలని సెలెబ్రిటిలు మరియు స్టార్ లకి సర్వం సిద్ధం చేయటంతో పాటుగా చిక్ మరియు ట్రెండ్ హెయిర్ కేర్, స్కిన్, బాడీ కేర్ సేవలని విస్తరించిది. వీటిలో హెయిర్ కలరింగ్, గ్రూమింగ్ సేవలు అయినటువంటి హెయిర్ స్టైలింగ్, మానిక్యూర్, మేకప్, హెయిర్ గ్రూమింగ్ ఉన్నాయి అని తెలిపారు.

## డ్రగ్స్ నిర్మూలన కై వారం రోజులపాటు అవగాహన కార్యక్రమాలు

❖ మాదక ద్రవ్యాల నిర్మూలన, పిల్లల భద్రత అందరి బాధ్యత



**దశ, సూర్యాపేట ప్రతినిధి :** ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వం సూచించిన 5వ అంశం పిల్లల భద్రత, మాదకద్రవ్యాల నిర్మూలనపై జిల్లా వ్యాప్తంగా పోలీసు శాఖ అధ్వర్యంలో సోమవారం నుండి వారం రోజుల పాటు ప్రజా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని జిల్లా ఎస్పి నరసింహ ఐపిఎస్ అన్నారు. దీని కోసం సంబంధిత ప్రభుత్వ శాఖలతో సమన్వయంగా పని చేస్తాం అన్నారు. అన్ని గ్రామాలకు పోలీసు సిబ్బంది వెళ్లి డ్రగ్స్ వల్ల జరుగుతున్న అనర్థాల గురించి, పిల్లల, యువత భవిష్యత్తుపై దుష్ప్రభావం గురించి వివరించడం జరుగుతుంది, డ్రగ్స్ వినియోగం వల్ల భవిష్యత్తు నాశనం చేసుకుంటున్నారు, మత్తుకు అలవాటు పడి నేరాలకు పాల్పడుతున్నారు. మన పిల్లలు మన సమాజాన్ని మాదకద్రవ్యాల బారినుండి కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉన్నది అని తెలిపినారు. గంజాయి సరఫరా, వినియోగంపై నిఘా ఉంచడం జరిగినది గతంలో గంజాయి కేసుల్లో ఉన్న వారిపై, వినియోగించే వారిపై పోలీసు నిఘా ఉంచాం, వీరికి కౌన్సిలింగ్ లాంటి కార్యక్రమాలు నిర్వహిస్తాము అన్నారు. ఈ అవగాహన కార్యక్రమాల్లో అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు, యువత భాగస్వామ్యం కావాలని మాదకద్రవ్యాల రహిత ఆరోగ్యకర సమాజ నిర్మాణం లో భాగస్వామ్యం కావాలని కోరారు.

# ఆర్యవైశ్యులకు అండగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం

❖ తెలంగాణ ప్రభుత్వం ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయంలో శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి జయంతి ఉత్సవాలు.

❖ పాల్గొన్న జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్, పర్యాటక అభివృద్ధి కార్పొరేషన్ సంస్థ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ మొరిశెట్టి నివేదిత లక్ష్యాది, AICC సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి



**దశ, సూర్యాపేట ప్రతినిధి :** వాసవి మాత చేసిన ప్రాణత్యాగాన్ని గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం వాసవి కన్యకా పరమేశ్వరి జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి అన్నారు. జిల్లా యువజన, క్రీడల శాఖ ఆధ్వర్యంలో ఆదివారం సమీకృత కలెక్టరేట్ కార్యాలయ సమావేశ మందిరంలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి జయంతి వేడుకలను జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అధ్యక్షతన నిర్వహించారు. ముందుగా శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి వేడుకలను జ్యోతి ప్రజ్వల చేసి ప్రారంభించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన పర్యాటక అభివృద్ధి సంస్థ కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డితో పాటు మున్సిపల్ చైర్మన్ మొరిశెట్టి నివేదిత లక్ష్యాది, AICC సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి లు పాల్గొని మాట్లాడారు. గతంలో ఏ ప్రభుత్వం కూడా చేయని కార్యక్రమాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వాసవి అమ్మవారి త్యాగాన్ని గుర్తించి జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఆర్యవైశ్యలకు పెద్దపీట వేస్తున్న ప్రభుత్వం అని ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేసిందని గుర్తు చేశారు.

ఆర్యవైశ్యలకు సముచిత స్థానం కల్పించేందుకు సూర్యాపేట మున్సిపాలిటీ చైర్మన్ గా మొరిశెట్టి నివేదితను నిలబెట్టిందని తెలిపారు. అనుకోకుండా నిర్ణయించిన ఈ కార్యక్రమాన్ని వచ్చే సంవత్సరం పెద్ద ఎత్తున నిర్వహించుకునేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. వాసవి మాత స్ఫూర్తితో అహింస మార్గంలో ధర్మబద్ధంగా ముందుకు వెళ్లాలని సూచించారు. మున్సిపల్ చైర్ పర్సన్ మురిశెట్టి నివేదిత మాట్లాడుతూ.. వాసవి అమ్మవారి ముద్దుబిడ్డగా పుట్టడం తన అదృష్టం అని, అమ్మవారు చూపించిన అహింస, ధర్మం, శాంతి మార్గాలలో నడవాలని అమ్మవారి ఆశీస్సులతో సూర్యాపేట జిల్లా అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని ఆకాంక్షిస్తున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో డీఎంహెచ్వో పి వెంకటరమణ, సంక్షేమ అధికారి కే నరసింహారావు, యువజన సంక్షేమ అధికారి వెంకట్ రెడ్డి, మార్కెట్ వైస్ చైర్మన్ గట్టు శ్రీనివాస్, మున్సిపల్ వైస్ చైర్మన్ షఫీ ఉల్లా, ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షులు వెంపటి వెంకటేశ్వర రావు, కోశాధికారి లక్ష్మీకాంత్, కక్కిరేని శ్రీనివాస్, బండారు రాజా, తోట శ్యాం ప్రసాద్, పట్టణ అధ్యక్షుడు మంచాల రంగయ్య, కార్యదర్శి కలకోట లక్ష్మయ్య, వాసవి సేవాసమితి జిల్లా అధ్యక్షుడు బచ్చు పురుషోత్తం, బెలిదె శ్రీనివాసులు, తల్లాడ చందన్, శ్రీరంగం రాము, కలకోట అనిత, లకుమారపు పద్మ, తెడ్ల పల్లవి ఆర్యవైశ్య సభ్యులు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## పటేల్స్ పెరల్ వెంచర్ ప్రారంభించిన ఎఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి

**దశ, సూర్యాపేట ప్రతినిధి :** సూర్యాపేట పట్టణంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం పక్కన 30 ఎకరాల విశాలమైన ప్రదేశంలో పటేల్స్ పెరల్ పేరుతో కౌన్సిలర్ తన్వీర్ ఆధ్వర్యంలో అతిపెద్ద వెంచర్ ను ఏర్పాటు చేయడం హర్షనీయమని ఎఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి అన్నారు. ఆదివారం సూర్యాపేట కలెక్టరేట్ సమీపంలోని పటేల్స్ పెరల్ వెంచర్ ను మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది, రాష్ట్ర నాయకులు పోతు భాస్కర్ లతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణం నడిబొడ్డులో ఇంత పెద్ద వెంచర్ ను ప్రారంభించుకోవడం చాలా సంతోషంగా ఉందని ఈ వెంచర్ లో 340 ప్లాట్లు రూపొందించి, అన్ని రకాల అనుమతులు తీసుకొని ఇంటి నిర్మాణానికి అనువుగా అభివృద్ధి చేసిన ఫార్చ్యూన్ గ్రూప్, ఆశ్వి కన్స్ట్రక్షన్స్ వారికి అభినందనలు తెలియజేశారు.

సూర్యాపేట పట్టణం వేగంగా అభివృద్ధి చెందుతుందని, పట్టణ ప్రజలకు అందుబాటులో ఉండే ప్రదేశంలో అన్ని సౌకర్యాలతో, ప్లాట్లు చేశారని, పట్టణ ప్రజలు ప్లాట్ల కొనుగోలు చేయడానికి ఆసక్తిగా ఎదురు చూస్తున్నారని ఆయన అన్నారు. కేవలం రెండు మూడు నెలలలోనే ఈ ప్లాట్లు అన్ని కూడా కొనుగోలు అయ్యే అవకాశం ఉందని తెలియజేశారు. కౌన్సిలర్ తన్వీర్ కుటుంబం ఇక్కడ స్థానికంగా భూస్వాములని, వారు ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షను వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కుమ్మరికుంట్ల వేణుగోపాల్, కౌన్సిలర్ లు తన్వీర్, కొండపల్లి దిలీప్ రెడ్డి, పార్ట్యూన్ గ్రూప్ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నాచారం లో ఘనంగా వాసవి మాత జయంతి



**దశ, ఓయూ :** ఆర్యవైశ్యుల ఆరాధ్య దైవం వాసవి కన్యకాపరమేశ్వరి మాత జయంతి సందర్భంగా వాసవి జయంతి వేడుకలు నాచారం లో ఘనంగా కార్యక్రమం నిర్వహించారు. శ్రీ ఆర్యవైశ్య సంఘం నాచారం కమిటీ ఆధ్వర్యంలో సాయి బాబా దేవాలయంలో వాసవి మాత కు ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించారు. మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని కుంకుమార్చన వాసవి మాత పారాయణం నిర్వహించారు. అనంతరం అన్నప్రసాద వితరణ చేపట్టారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ, వాసవి మాత జయంతిని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా ప్రకటించడం సంతోషదాయకమని పేర్కొన్నారు. ఆర్యవైశ్యుల కులదేవతగా వాసవి మాతకు ప్రత్యేక స్థానం ఉందని తెలిపారు. ఆర్యవైశ్యులు వ్యాపార రంగంతో పాటు ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో కూడా చురుకుగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఎన్నో సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న వాసవి మాత జయంతిని ఈ ఏడాది ప్రభుత్వ పరంగా నిర్వహించేందుకు కృషి చేసిన ప్రతి ఒక్కరికి నాచారం ఆర్యవైశ్య సంఘం తరపున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ వాసవి ఆర్యవైశ్య సంఘం నాచారం కమిటీ అధ్యక్షుడు శ్రీరామ్ సత్యనారాయణ(బండల), గౌరవ అధ్యక్షుడు సింగిరికొండ నరసింహ, జనరల్ సెక్రటరీ బొగ్గారపు రమేష్, కోశాధికారి ఏగిన భాస్కర్, జాయింట్ సెక్రటరీ మహేశ్వర మూర్తి, అడిషనల్ జాయింట్ సెక్రటరీ ఎలిషాల లింగం, ఉపాధ్యక్షులు గౌరీశెట్టి నరేందర్, పుల్లూరి లక్ష్మణ్, సలహాదారులు, సంఘం కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధిగా డాక్టర్ రుద్రవరం లింగస్వామి



**దశ ఓయూ:** మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ MSF మాజీ జాతీయ అధ్యక్షులు ఉస్మానియా యూనివర్సిటీ గడ్డమీద తెలంగాణ ఉద్యమాన్ని నడిపిన విద్యార్థి నాయకుడు, చిట్యాల మున్సిపాలిటీ ఒకటో వార్డు శివనేనిగూడెం వాసి డాక్టర్ రుద్రవరం లింగస్వామి మాదిగ ని భారతీయ జనతా పార్టీ ఎస్సీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధిగా నియమించినందుకు పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రామచందర్ రావు కి మరియు కేంద్ర మంత్రివర్యులు జి కిషన్ రెడ్డి కి ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కాంతి కిరణ్ గారికి బిజెపి నల్గొండ జిల్లా అధ్యక్షులు నాగం వర్షిత్ రెడ్డి కి మరియు అనేక విధాలుగా సహకరించిన పార్టీ పెద్దలకు, నాయకులకు శ్రేయోభిలాషులకు మిత్రులందరికీ కూడా ఈ సందర్భంగా హృదయపూర్వక ధన్యవాదములు..బిజెపి పార్టీ నన్ను గుర్తించి ఈ బాధ్యతలు ఇచ్చినందుకు రాష్ట్రవ్యాప్తంగా దళితుల సమస్యల లేవనెత్తి రాష్ట్ర ప్రభుత్వం పైన పోరాటం చేస్తానని, వచ్చే ఎన్నికల్లో తెలంగాణలో భారతీయ జనతా పార్టీని అధికారంలోకి తీసుకురావదానికి షెడ్యూల్ కులాల ప్రజలందరినీ ఏకం చేస్తానని ఈ సందర్భంగా తెలియజేశారు.

## లాలాపేట్‌లో ఘనంగా వాసవీ మాత జయంతి వేడుకలు

❖ 108 కళశాలతో మహిళల ఊరేగింపు



**దశ, ఓయూ:** లాలాపేట్ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరి దేవి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు 108 కళశాలతో శాంతినగర్‌లో ఊరేగింపుగా శ్రీ సీతారామాంజనేయస్వామి దేవస్థానానికి చేరుకున్నారు. అక్కడ వాసవీ మాతకు భక్తి శ్రద్ధలతో విశేష పూజలు, సామూహిక కుంకుమార్చనలు నిర్వహించారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతి సంవత్సరం అధికారికంగా వాసవీ మాత జయంతి నిర్వహించాలని తీసుకున్న నిర్ణయంపై సంఘం ప్రతినిధులు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. నిర్వహించి శ్రీ కన్యకా పరమేశ్వరి అమ్మవారికి అభిషేకం, ప్రత్యేక పూజలు, కుంకుమార్చనలు చేశారు. ఈ సందర్భంగా గౌరవ అధ్యక్షులు నేతి రాములు గుప్త మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి సంవత్సరం అధికారికంగా శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరి మాత జయంతి ఉత్సవాలను నిర్వహించాలని నిర్ణయించినందుకు ప్రభుత్వానికి ధన్యవాదాలు ప్రత్యేకంగా తెలిపారు. లాలాపేట్ శాంతినగర్ లో ఆర్యవైశ్య సంఘం స్థలంలో నిర్మిస్తున్న శ్రీ కన్యకా పరమేశ్వరి మాత ఆలయ నిర్మాణానికి దాతల సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మాతృసంఘం అధ్యక్షులు మడిపడగ శ్రీనివాస్, గౌరవాధ్యక్షులు నేతి రాములు, ప్రధాన కార్యదర్శి ఇంగు వెంకటేశం, కోశాధికారి చిదిరి వీరభద్రయ్య, అదనపు కోశాధికారి నీల రమేశ్, యెనిశెట్టి కృష్ణ, కాపర్తి ఇంద్రయ్య, ముక్కాల రవిప్రకాష్, నేతి జయరాములు, నాగిళ్ల సింహం, ఎలగందుల లక్ష్మణ్ రావు, రాగిద్ది కిరణ్ కుమార్, ఎనిశెట్టి సూరి, ఇతర సభ్యులు, కార్యవర్గ సభ్యులు, మహిళా విభాగం అధ్యక్షురాలు ఉప్పల లక్ష్మి, గౌరవాధ్యక్షురాలు ఇంగు వీణ, కోశాధికారి కోటపల్లి రమాదేవి, నేతి అంజమ్మ, మడిపడిగ అన్నపూర్ణ, యెనిశెట్టి అన్నపూర్ణ తదితరులు పాల్గొన్నారు.

## బడిబాట సంక్షేమ వారోత్సవాల ముగింపు

**దశ నేరేడుచర్ల:** ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక" కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన సంక్షేమ వారోత్సవాల ముగింపు సందర్భంగా ప్రొ. జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని నేరేడుచర్లలో ఘనంగా నిర్వహించారు. స్థానిక ప్రభుత్వ ఎస్సీ, ఎస్టీ, బీసీ బాలుర వసతిగృహాల వార్డెన్ల సమన్వయంతో ఈ కార్యక్రమం చేపట్టారు. పిఎం శ్రీ జెడ్పీహెచ్ఎస్ పాఠశాల నుండి విద్యార్థులతో ర్యాలీ, మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా పిల్లల తల్లిదండ్రులకు కరపత్రాలు పంపిణీ చేసి విద్యపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మునిసిపల్ చైర్మన్ కొణతం వెంకటరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలు, ఎస్సీ, ఎస్టీ, బీసీ సంక్షేమ హాస్టళ్లలో విద్యార్థులకు అవసరమైన అన్ని వసతులు ఉన్నాయని తెలిపారు. నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన సదుపాయాలు అందుబాటులో ఉన్నందున తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ ఎం. బాలు, హెచ్ఎం బట్టు మధు, వార్డెన్లు చందూలాల్, వెంకటేష్, దేవదాస్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తాళ్ల సురేష్ రెడ్డి, కౌన్సిలర్ ఇంజమూరి శ్రీకాంత్, లయన్స్ క్లబ్, వాసవి క్లబ్ ప్రతినిధులు షేక్ యూసుఫ్, చిత్రం విశ్వనాథ్, బాల వెంకటేశ్వర్లు, నీలా రామ్మూర్తి, ఉపాధ్యాయులు మరియు పలువురు పుర ప్రముఖులు, హాస్టల్ సిబ్బంది, మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.



జ్వాల దశ
నిజం.. నిర్భయంగా..
సోమవారం 27-04-2026

# ఖమ్మం-భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

ఖమ్మం వైరా | సత్తుపల్లి | పాలేరు | మధిర
భద్రాద్రి కొత్తగూడెం కొత్తగూడెం | ఇల్లందు | పినపాక | భద్రాచలం | అశ్వరావుపేట
WWW.DASHANEWS.COM



# అన్నదాత అరిగోస



- ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద ఎదురుచూపు
- ధాన్యం కొనేందుకు నిబంధనలు
- అలంకారప్రాయంగా కేంద్రాలు, అధికారులు
- ఆందోళనలో రైతన్నలు

**దశ, భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి:** అరుగాలం కష్టపడి పండించిన ధాన్యాన్ని ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేయకపోవడంతో గత నెల రోజులుగా అన్నదాతలు అరిగోస పడుతున్నారు. రైతులు ధాన్యం పండించి ఎండబెట్టి, తూర్పారబెట్టి కూడా సుమారు నెల రోజులు కావస్తున్నా ప్రభుత్వం అందుకు తగిన ఏర్పాట్లు చేయడానికే నిమ్మకునీరెత్తినట్లు ఉందని రైతళ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఏజెన్సీ ప్రాంతమైన పినపాక నియోజకవర్గంలో ఎక్కువ శాతం మంది రైతులు వివిధ రకాల వరిసాగు చేసి దాదాపుగా పచ్చివడ్లు అమ్ముకున్నారు. కాని మిగిలిన కొంతమంది రైతులు భూమి స్వభావాన్ని బట్టి, కాలాన్ని బట్టి వేసి పండించిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనేందుకు కఠిన నిబంధనలు పెట్టడంతో రైతులపై మునిగే నక్కపై తాటికాయ పడ్డట్టు పరిస్థితి తయారైందని రైతుల వాపోతున్నారు. రైతల పక్షాన నిలవాల్సిన ప్రభుత్వం రైతుల మెడపై కత్తిపెట్టినట్లు నిబంధనలు పెట్టడం దారుణంగా ఉందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నెల రోజులుగా ధాన్యం ఆరబోసి పట్టుబడి కోసం ఎదురుచూస్తున్నా అధికారులు, ధాన్యం కొనుగోలు కేంద్రాల సిబ్బంది కనీస పట్టింపు లేకుండా ప్రవర్తించడంపై రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**అసలు సమస్య ఎక్కడ..?**

రైతుల పండించిన ధాన్యాన్ని ప్రభుత్వం వెంటనే ఎందుకు కొనుగోలు చేయడం లేదనే ప్రశ్నలు వస్తున్నాయి. ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా రైతుల నుండి ధాన్యం కొనుగోలు చేసి రైస్ మిల్లులకు తరలించాలి. కాని రైస్ మిల్లులు ధాన్యాన్ని తీసుకోవడానికి సిద్దంగా లేకపోవడం ప్రధాన సమస్యగా మారింది. ప్రభుత్వం అధికారుల ద్వారా రైస్ మిల్లుల సంఘంతో మాట్లాడి సమస్య పరిష్కరించాల్సి ఉండగా అది పూర్తిస్థాయిలో కార్యరూపం దాల్చినట్లు కనిపించడం లేదు. రైస్ మిల్లులు ధాన్యాన్ని తీసుకోవడానికి ఏమాత్రం అంగీకరించకపోవడంతో ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు, సంబంధిత అధికారులు, ధాన్యం కొనుగోలు కేంద్రాల సిబ్బందికి మధ్య ప్రతిరోజు వాగ్వాదాలు జరుగుతున్నాయి.



**రైస్ మిల్లులు ధాన్యాన్ని ఎందుకు తీసుకోవడం లేదు..?**

గత సంవత్సరం రైతుల నుండి ప్రభుత్వం కొనుగోలు చేసిన ధాన్యాన్ని రైస్ మిల్లులకు తరలించి బియ్యంగా మార్చారు. అప్పటి నుండి ఇప్పటి వరకు ఆ బియ్యాన్ని ప్రభుత్వం తీసుకోకపోవడంతో సమస్య తీవ్రరూపం దాల్చింది.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బియ్యం నిల్వల విషయంలో అవగాహనకు రాకపోవడంతో సమస్య పెద్దదైంది. ప్రభుత్వాల నిర్ణయాల మూలంగా రైతులు గ్రామీణ ప్రాంతాల్లో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రైతలు సుమారు నెల రోజులుగా ధాన్యం పండించి ఎండబెట్టి, తూర్పారబెట్టి కళ్లాల్లో కంటిరెప్పలా కాపాడుకుంటున్నారు. వర్షం వచ్చే సూచనలు ఉండటంతో రైతులు ముందు జాగ్రత్తగా పట్టాలా కప్పి ధాన్యాన్ని కాపాడుకుంటున్నారు. రైతుల గోస అరథం చేసుకొని ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే ధాన్యం కొనుగోలు చేయాలని కోరుతున్నారు.

## ప్రతిష్ఠా మహోత్సవంలో పాల్గొన్న మాజీ MLA మెచ్చా

**దశ, అశ్వారావుపేట -:** అశ్వారావుపేట మండల పరిధిలోని నారంవారిగూడెంలో శ్రీ సీతారామచంద్ర స్వామి వారి విగ్రహ,ధ్వజస్థంబ మరియు శిఖర, గ్రామ దేవత ముత్యాలమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవంలో గ్రామస్థుల ఆహ్వానం మేరకు అశ్వారావుపేట నియోజకవర్గ మాజీ MLA, RS పార్టీ ఇంచార్జ్ మెచ్చా నాగేశ్వరరావు గారు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ZPTC జూపల్లి పద్మజా గారు,జూపల్లి రమణరావు గారు,సర్పంచ్ మనుగొండ నాగమణి గారు,ఉప సర్పంచ్ నాగ రాంబాబు గారు, లగడపాటి మల్లికార్జున రావు గారు,కుప్పల కృష్ణ గారు,దుర్గారావు గారు,ముప్పిడి శ్రీను గారు,రమేష్ గారు,రాటాలు గారు,ప్రకాశ్ గారు,మంగ గణేష్ గారు తదితరులు పాల్గొన్నారు.

## పినపాక ఎమ్మెల్యే కలిసిన మున్నూరు కాపు సంఘ నాయకులు




**దశ, మణుగూరు:** మణుగూరు ప్రజా భవన్లో పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లను మణుగూరు మండల మున్నూరు కాపు సంఘ నాయకులు ఆదివారం కలిశారు. మణుగూరు తోగ్గూడెంలో నిర్మిస్తున్న కళ్యాణ మండపానికి అదనపు నిధులు సమకూర్చాలని విన్నవించుకున్నారు. నిర్మాణంలో ఉన్న మున్నురుకాపు సంఘ భవనానికి నిధులు వెచ్చించి సహకరించిన శాసన సభ్యులు పాయం వెంకటేశ్వర్లు నుకోడంతో ఆయన సానుకూలంగా స్పందించారు. అనంతరం ఎమ్మెల్యేను మున్నురుకాపు సంఘ ప్రతినిధులు శాలువతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్నురుకాపు సంఘ ప్రతినిధులు, సభ్యులు పాల్గొన్నారు.

## ఎరువుల దుకాణాల బంద్ జయప్రదం చేయండి

**దశ, పినపాక:** తెలంగాణ రాష్ట్ర ఫెర్టిలైజర్స్, పెస్టిసైడ్స్, &, సీడ్స్ డీలర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ మరియు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఫెర్టిలైజర్స్ డీలర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ పిలుపు మేరకు పినపాక మండల వ్యాప్తంగా ఈ నెల 27వ తేదీ (సోమవారం) ఒకరోజు పాటు ఎరువులు, విత్తనాలు, పురుగుమందుల దుకాణాలను బంద్ చేయాలని నిర్ణయించారు. ఈ విషయాన్ని మండల ఫెర్టిలైజర్స్ డీలర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు బి.వి. రాంబాబు తెలిపారు. డీలర్లపై పెరుగుతున్న భారం, అన్యాయ విధానాలపై నిరసనగా ఈ బంద్ నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఎరువుల తయారీ కంపెనీలు డీలర్లకు ఎటువంటి రవాణా లేదా కిరాయి భారాలు లేకుండా సరఫరా చేయాలని, అలాగే లింక్ ప్రొడక్ట్స్ లేకుండా ఎరువులు అందించాలని డిమాండ్ చేశారు. డీలర్ల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని, లేకపోతే ఆందోళనలు మరింత ఉధృతం చేసే అవకాశముందని హెచ్చరించారు.

## ఎమ్మెల్సీ, BRS పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు తాతా మధుని కలిసిన వగ్గెల పూజ



**దశ, అశ్వారావుపేట:** ఎమ్మెల్సీ, బీఆర్ఎస్ పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు తాతా మధుసూదన్ రావుని ఆదివారం BRS పార్టీ అశ్వారావుపేట నియోజకవర్గ నాయకురాలు వగ్గెల పూజ కుటుంబ సభ్యులతో కలిసి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గ్రామ స్థాయిలో పార్టీ పటిష్ఠతకు, తిరిగి పార్టీని అధికారంలోకి తీసుకు రావటానికి అనుసరించాల్సిన విధానాలపై వారి అమూల్యమైన సలహాలు , సూచనలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు నిత్యం స్థానిక ప్రజా సమస్యలు గుర్తించి వారికి అండగా నిలిచి వాటి పరిష్కారంలో ముందు ఉండాలి అని, కష్ట సమయాల్లో కార్యకర్తలకు అండగా నిలబడాలి అని , అందరం కలిసి కట్టుగా పనిచేసి మళ్ళీ KCR గారిని ముఖ్యమంత్రిగా చేసుకొని ప్రజలకు సంక్షేమ పాలన అందించటంలో పార్టీ శ్రేణులు ముందు ఉండాలి అని సూచించారు.



## శభాష్ ఆటో డ్రైవర్ శ్రీనివాస్

- ప్రయాణికుల బ్యాగు వెనక్కి అందజేసిన ఆటో డ్రైవర్

**దశ, మణుగూరు:** ఆ బ్యాగులో ఏముందో తెలిస్తే ఆశ్చర్యపోతారు. భూపాల్ పల్లి నుండి మణుగూరులో తన మామగారి హనుమాన్ గుడిలో భిక్షాటన సందర్భంలో కల్తీ సమ్మక్క, భర్త విజయ్ కుమార్, శ్రీనివాస్ ఆటోలో వెళ్ళే క్రమంలో గుడి వద్ద దిగి ఆటోలో బ్యాగు మరిచిపోతారు. ఈ క్రమంలో ఆటో డ్రైవర్ శ్రీనివాస్ తనకు దొరికిన బ్యాగును పోలీస్ స్టేషన్లో అప్పగించి తన నిజాయితీని చాటుకున్నాడు. వెంటనే పోలీసులు వారిని గుర్తించి ఆ బ్యాగును ఆటో డ్రైవర్ చేతుల మీదుగా బాధితులు కల్తీ సమ్మక్క , విజయ్ కుమార్ కు అందిస్తారు. ఆ బ్యాగులో బంగారం, వెండి ఉండడం ఆశ్చర్యాన్ని కలిగిస్తుంది. పోలీసులు ఆటో డ్రైవర్ శ్రీనివాస్ ను మణుగూరు పోలీసులతో పాటు పట్టణ ప్రజలు అభినందించారు.

## AIUKS జాతీయ మహాసభల పోస్టర్ ఆవిష్కరణ



**దశ, భద్రాచలం :** భద్రాచలం పట్టణం సిపిఎంఎల్ మాస్టర్ పార్టీ ఆఫీసులో అఖిలభారత ఐక్య రైతు సంఘం జాతీయ కన్వీనర్ కె రంగారెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కెచ్చుళ్ల రంగారెడ్డి మాట్లాడుతూ 2026 మే 11,12,13 తేదీలలో ఇల్లందు పట్టణంలో జరిగే అఖిలభారత ఐక్య రైతు సంఘం AIUKS ప్రధమ మహాసభలను జయప్రదం చేయాలని ప్రచార నిమిత్తం ప్రచురించిన పోస్టర్ను ఆయన ఆవిష్కరించడం జరిగింది. ఈ మహాసభకు ఉమ్మడి రాష్ట్రంలో వ్యవసాయ శాఖ మంత్రిగా పనిచేసిన వడ్డే శోభనాదీశ్వరరావు మరియు పలు రాష్ట్రాల నుండి రైతు నాయకులు హాజరై ఈ సభల్లో పాల్గొంటారని ఆయన తెలిపారు. ఈనాడు రైతాంగం ఎదుర్కొంటున్న తీవ్రమైన సమస్యలకి కారణాలను అలాగే వ్యవసాయ రంగం ఎదుర్కొంటున్న సంక్షేమ పరిస్థితులను చర్చించి భవిష్యత్తు ఉద్యమ కార్యచరణను చేపడతామని రంగారెడ్డి అన్నారు. ఈ శుభ సందర్భంగా మే 11న ఈ సభ భారీగా రైతు ర్యాలీ జరుగుతుందని ఇందులో జిల్లా వ్యాప్తంగా రాష్ట్రవ్యాప్తంగా రైతులందరూ పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐఎంఎల్ జిల్లా నాయకురాలు కెచ్చెళ్ల కల్పన, డివిజన్ నాయకులు సాయన్న, మునిగేలా శివ ప్రశాంత్, భాస్కర్, మహిళా సంఘం మహేశ్వరి, కుమారి, రమాదేవి, షకీరా, పీర్దోజు, కమలాకర్ తదితరులు పాల్గొన్నారు.

## BRS పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించాలి

- BRS పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు



**దశ, కొత్తగూడెం:** భారత రాష్ట్ర సమితి పార్టీ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా సోమవారం గ్రామ గ్రామాన జెండా పండుగ నిర్వహించాలని కేంద్రపార్టీ నిర్ణయించిందని, కావున ప్రతి గ్రామంలో గ్రామ అధ్యక్షుల ఆధ్వర్యంలో జెండాను ఎగరవేయాలని బీఆర్ఎస్ పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు కోరారు. ఆదివారం ఆయన కొత్తగూడెంలో జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. మండల కేంద్రంలో మండల అధ్యక్షులు ఆధ్వర్యంలో జెండాను ఎగరవేయాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో అన్ని మండలాల అధ్యక్షులు, టౌన్ పార్టీ అధ్యక్షులు, మాజీ మున్సిపల్ చైర్మన్, వార్డు కౌన్సిలర్లు, TBGKS నాయకులు, మాజీ ఎంపీపీ, మాజీ జడ్పిటిసిలు, సీనియర్ నాయకులు,మాజీ ఎంపీటీసీలు, మాజీ PACS అధ్యక్షులు, సర్పంచులు,మాజీ సర్పంచులు, విద్యార్థి, యువజన నాయకులు, మాజీ వార్డు సభ్యులు, మహిళా నాయకులు, SC, ST, BC, మైనారిటీ ముఖ్య నాయకులు, సోషల్ మీడియా నాయకులు, ఉద్యమకారులు, కార్మిక సంఘాల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అందరూ పాల్గొని ఈ ఆవిర్భావ దినోత్సవాన్ని విజయవంతం చేయాలని తెలిపారు.

## పేదవాడికి ఎర్రజెండానే అండ

- సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పాషా
- వెంకట్రావ్‌పేటలో మండల మహాసభ

**దశ, పినపాక:** పినపాక మండలం వెంకట్రావుపేట గ్రామపంచాయతీ పరిధిలో ఆదివారం నిర్వహించిన 16వ పినపాక మండల మహాసభ ఘనంగా జరిగింది. సిపిఐ సీనియర్ నాయకుడు తోగటి వీరభద్ర చారి చేతుల మీదుగా జెండా ఆవిష్కరణ నిర్వహించారు. అమరులైన నాయకులకు సంతాపం ప్రకటించారు. మండల కార్యదర్శులు పద్మనాభరాజు, పురుషోత్తం అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పాషా మాట్లాడుతూ సమసమాజ స్థాపనే కమ్యూనిస్టు పార్టీ లక్ష్యమని అన్నారు. పేదవాడు ఉన్నంతవరకు ఎర్రజెండా పోరాటం కొనసాగుతుందని పేర్కొన్నారు. కమ్యూనిస్టులను అణగదొక్కాలని చూసినవారు కాలగర్భంలో కలిసిపోయారని వ్యాఖ్యానించారు.
దేశంలో విద్య, వైద్యం ఇంకా అందుబాటులోకి రాలేదని, భూస్వామ్య, రాజరిక వ్యవస్థల నుంచి విముక్తి కోసం ఎర్రజెండా పోరాట ఫలితమే నేటి స్వేచ్ఛ అని గుర్తు



చేశారు. ఎన్నికలు మాత్రమే లక్ష్యం కాదని, సామాజిక ఆర్థిక సమానత్వమే ప్రధాన లక్ష్యమన్నారు. ప్రతి మనిషికి ఇల్లు, తిండి హక్కులుగా లభించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు ముత్యాల విశ్వనాథం, సరెడ్డి పుల్లారెడ్డి, మున్నా లక్ష్మీకుమారి, పూర్ణచంద్రరావు, పత్తిపాటి నాగేశ్వరరావు, గడ్డం మనోహర్ చారి, జక్కుల రాజబాబు, దుర్గ్యాల సుధాకర్ తదితరులు పాల్గొన్నారు. పెద్ద ఎత్తున పార్టీ కార్యకర్తలు హాజరయ్యారు.